లో డబ్బు వేసిన మూడో రోజున తన అన్న తమను చూసిపోదామని రాగా, యోగక్షేమాలతోపాటు తాను చెక్కు పుస్తకం సంగతి గూడా వాడికి చెప్పింది అన్న సోమనాథం అంతటితో వూరుకోకుండా అంగులో యెంత డబ్బు వుందని అడిగాడు. తాను చెప్పింది. "నాకు కొంచెం డబ్బవసరంగా వుంది. పది, పదిహేను రోజుల్లో సర్దుబాటు చేస్తాను. కాస్త బావతో చెప్పి సర్దుబాటు చేయించు చెల్లాయ్"-అని అన్న అడగటంతో ఇక తాను కాదన లేకపోయింది. తానిచ్చినమాట ప్రోత్సాహంతో ఆయన "పది రోజుల్లో సర్దుబాటు చేయాలి సుమా... నే చిక్కుల్లో పడతాను" - అంటూ మూడు వందల రూపాయలకు చెక్కు వ్రాసి యిచ్చాడు. ఈ మధ్యకాలంలో తొంభై రూపాయలు అటా, ఇటా తన ఖర్చుల క్రింద అయిపోయాయి: ఇంక ఎకౌంటు కోసం బ్యాంకులో పదిరూపాయ లుంచాలంటూ ఆయన వాటిని తీయలేదు.

అవసరంమీద తీసుకువెళ్ళిన అన్నయ్య అనుకొన్న వ్యవధికి లెక్క తెచ్చియివ్వలేదు. పైన నెలరోజులు జరిగియికూడా అయిదెకరాలపొలం సేద్యం చేస్తున్న అన్న అనుకొన్న వ్యవధికి లెక్క ఇవ్వగలడని తాననుకొంది. కానీ అలా జరగలేదు. పాపం వాడికేర్పడిన యిబ్బందు లెటువంటివో!

గత నెలరోజులనుంచి తమ యిబ్బందులు ఆ భగవంతుడికే తెలుసు. బాకీదారులు చీమల బారుగా తిరుగుతున్నారు. డబ్బు వచ్చినాక కూడా వాళ్ళచేత భర్త చివాట్లుతినడం జరుగుతూంది; ఆయన చివాట్లతో చెప్పుదెబ్బలు కూడా తన కప్పచెబుతున్నారు.

ఈలా గతాన్ని ఓమారు తలపోసుకున్న శాంత-భర్త కేసి జాలికొలిపేలా చూసి, నిద్రపోయిన చంటిపిలవాడిని లేవనెత్తుకొని


# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

## వచ్చేదే దసరా సంచిక

ముఖ్యాకర్షణలు

## "ప్రేమ వివాహాలు"

[వనితాలోకం రచనలపోటీలో మొదటి రెండు బహుమతులు గెలుచుకున్న వ్యాసాలు]

★ ★ ★

## బాలలసంఘం కథలు, వ్యాసాలు

['ఎ' వర్గం సభ్యులరచనలపోటీలో మొదటి రెండు బహుమతులు గెలుచుకున్న కథలు
'బి' వర్గం సభ్యులరచనలపోటీలో మొదటి రెండు బహుమతులు గెలుచుకున్న వ్యాసాలు].

★ ★ ★

ఇంకా చక్కని కథలు, వ్యాసాలు, మామూలుగా ప్రచురించే ఇతర శీర్షికలు, చిత్రాలువగైరా.

★ ★ ★

మా ఏజెంట్లవద్ద ముందుగానే మీ కాపీ రిజర్వుచేసుకోండి

ముఖం వికసించింది. తన లెక్క చేతులోపడి నట్టే అతడు సంతోషించాడు.

వెంకటేశ్వర్లు చాపమీద కూర్చొని పుస్తకం చేత్తో పట్టుకొని లెక్క ఇచ్చేసే మొగవాడిలాగ బెదురుస్వరంతో: "లెక్క కట్టారా?" అని అడిగాడు.


"చిత్రం. చిన్నటివరకూ చూస్తే రెండు వందల ముప్ఫైరెండు రూపాయలు వడ్డీతో సహా అయిందండి..." డబ్బు వసూలు చేసుకోబోతున్నాడు కనుక వీరాస్వామి వినయంగా అన్నాడు.

"నాకూ అంతే వచ్చిందిలెండి..." లెఖ్ఖ కట్టకపోయినా మాటలో మాట కలపడం కోసం అన్నాడు వెంకటేశ్వర్లు.

"నాదగ్గర లెక్క కట్టడంలో పొరపాటు జరగదండి."

"నాకు తెలియదేమిటి...మీరు నోటు తెచ్చారా?" వీరాస్వామి నోటుతీసి చూపిం

చక్కని దుస్తులు ధరించే వనిత-నమితా సిన్హా అనుభవం





"అహా! సుందరీ! ఈ చీర ఎంత మనోహరంగా ఉంది! ప్రాగ్దేశ కళా వైభవమంతా దానిలో ఉట్టిపడుతున్నది." అని వెనిస్‌లో రయాల్టో బ్రిడ్జివద్ద నా వెంట ఉన్న ఒక ఇటాలియన్ కౌంట్ అన్నారు. ఇటలీ దేశస్తులు మంచి చురుకైనవాళ్లు. ఉద్రేక స్వభావులు. కళారసజ్ఞులు. ఆ రోజు నేను కట్టుకున్న చీర ఏదో తెలుసునా? అందమైన నా బిన్నీ సిల్కు చీరలలో ఒకటి. అందువల్ల ఆయన అంతగా మెచ్చుకున్నందుకు నేను ఆశ్చర్యపడలేదు.

ఏ సమయంలో అయినా మీరు అందంగా కనపడేటట్లు రాణించేది

## బిన్నీ శుద్ధమైన సిల్కు చీర

జార్జెట్, క్రేప్, మెత్తని సిల్కులలో లభిస్తాయి

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్. ఆగ్రహారం రోడ్డు, బెంగుళూరు-2

మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కో. (మద్రాసు) లిమి.

